ముగిసిన ప్రణీత్ హన్మంతు కస్టడీ

నాంపల్లి కోర్టులు, జూలై 22 (నమస్తే తెలంగాణ): యూ ట్యూబర్ ప్రణీత్ హన్మంతుకు విధించిన పోలీసు కస్టడీ సోమవారంతో ముగిసింది. దీంతో సోమవారం నాంపల్లిలోని 12వ ప్రత్యేక పోక్సో కోర్టు ఎదుట సైబర్ క్రైం పోలీసు స్టేషన్, హెడ్‌క్వార్టర్స్ అధికారులు అతడిని హాజరుపర్చారు. అనంతరం నిందితుడికి జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత నిందితుడిని అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్, LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
తెలంగాణ డివిజన్, రంగారెడ్డి (వెస్ట్) శాఖ

SFCల చట్టం 1951లోని సెక్షన్ 29 క్రింద అమ్మకం కోసం బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC) SFCల చట్టం 1951లోని సెక్షన్ 29 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారించిన తదుపరి దిగువ పారిశ్రామిక సంస్థల యొక్క తనఖా/తాకట్టు పెట్టిన ఆస్తులపై వసూలు చర్య తీసుకుంటుంది.
APSFC దిగువ వివరించిన ఆస్తుల కొనుగోలు కోసం టెండర్ కమ్ బిడ్ పద్ధతిపై బహిరంగ వేలం ద్వారా ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' పద్ధతిన ప్రజల నుండి టెండర్లు కోరుతున్నారు.

క్ర. సం	పారిశ్రామిక సంస్థ పేరు & ప్రదేశం	కార్య కలాపం	అమ్మకానికి ఆఫర్ చేసిన ఆస్తులు	రిజర్వు ధర (రూ. లక్షల్లో)	మొత్తం ఆస్తులు మెషినరీ మాత్రమే (రూ. లక్షల్లో)
01	M/s. సాయి పాలిమర్స్, ప్లాట్ నం.141, ఫేజ్ III, IDA, చర్లపల్లి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.	పాలి ప్రొపైలిన్ కోపాలిమర్స్ (PCP) కంటైనర్స్ తయారీ	మెషినరీ: 1) M 160T ప్లాస్టిక్ఇంజెక్షన్ మౌల్డింగ్ మెషీన్. 2) M 160T ప్లాస్టిక్ ఇంజెక్షన్ మౌల్డింగ్ మెషీన్. 3) 225 KVADG సెట్ 4) చిల్లర్ 5) కంప్రెషర్ 6) మౌల్డ్స్ మొదలగునవి.	19.33	5.00

నియమ నిబంధనలు:
(i) టెండరు ఫారాన్ని రూ. 300/-లు నగదు/DD ద్వారా చెల్లింపుపై దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.
(ii) పూర్తిచేసిన సీల్డ్ టెండర్లను AGM, (HOD MRD), తెలంగాణ డివిజన్, హెడ్ ఆఫీస్, హైదరాబాద్/ సీనియర్ బ్రాంచ్ మేనేజర్, రంగారెడ్డి (వెస్ట్) బ్రాంచి వారికి దాఖలు చేయాలి.
(iii) కోరబడిన బయానాను హైదరాబాద్ బ్రాంచ్ వద్ద చెల్లించేలా 'APSFC' పేరున తీసిన DD/పే ఆర్డర్ ద్వారా చెల్లించాలి.
(iv) ఈ అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ నుండి 90 రోజుల కొరకు చెల్లుబాటులో వుంటుంది.
(v) టెండర్లు 27.08.2024న లేదా ఆ తర్వాత తెరువబడతాయి. అమ్మకం కోసం ప్రాసెస్ చేయబడతాయి మరియు ప్రకటన తేదీ నుండి 90 రోజుల వరకు కొనసాగుతాయి.
(vi) టెండరుదారులు బిడ్డింగ్/సంప్రదింపుల కోసం ప్రతి బుధవారం లేదా ఏదేని ఇతర రోజున పిలువబడుతారు.
(vii) బిడ్డింగ్ ఒక టెండరుదారు కంటే ఎక్కువమంది హాజరయితే నిర్వహించబడును, తదుపరి సంప్రదింపులు కొనసాగుతాయి. తగిన ఆఫర్ (కమిటీ విచక్షణ మేరకు) మెరుగైన ఆఫర్లు కోరుతూ 7 రోజులపాటు నోటీసు బోర్డులో వుంచబడుతుంది.
(viii) ఈ 7 రోజుల కాలంలో కొత్త టెండరుదార్లు అవసరమైన బయానా మరియు ప్రకటించిన ఆఫర్‌లో 15% అదనపు డిపాజిట్‌తో టెండర్లు దాఖలు చేయవచ్చును. మెరుగైన ఆఫర్లు స్వీకరించిన మీదట తదుపరి బిడ్డింగ్/సంప్రదింపులు ప్రస్తుత, కొత్త టెండరుదారుల మధ్య నిర్వహించబడతాయి. తదుపరి ఆఫర్లు కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించబడతాయి.
(ix) రిజర్వు ధర కంటే తక్కువకు కోట్ చేసిన బిడ్లు ఖచ్చితంగా తిరస్కరించబడతాయి మరియు బయానా తిరిగి ఇవ్వబడుతుంది.
(x) టెండరు ఫారానికి జతచేసిన ఇతర నియమ నిబంధనలన్నింటికీ కట్టుబడాలి, అనుసరించాలి.
(xi) ఏవేని కారణాలు చూపకుండా వారి విచక్షణతో టెండర్లు/బిడ్లు అంగీకరించు/ తిరస్కరించు లేదా నియమ నిబంధనలు మార్చువేయు మరియు రద్దువేయు హక్కు కార్పొరేషన్ కలిగి వున్నది.
(xii) అమ్మకం కోసం వుంచిన ఆస్తుల తనిఖీకై ఆసక్తిగల బిడ్డర్లు నేరుగా సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.
(xiii) ఆస్తులు ఏవైనా తాకట్టు రుణభారాలు వుంటే వాటితో కలిపి ''ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలాగే'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన విక్రయించబడతాయి (కార్పొరేషన్ పరిజ్ఞానం మేరకు ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు).
(xiv) సీల్డ్ టెండరు దాఖలు చేస్తున్న టెండరుదారు టెండరు ఫారానికి జతచేసిన సాధారణ నియమ నిబంధనలను అతడు పూర్తి జాగ్రత్తగా/తెలుసుకున్నాడని భావించబడును మరియు వాటికి కట్టుబడి వుండాలి. అయితే, ఏదైనా తదుపరి స్పష్టీకరణలను కార్పొరేషన్ యొక్క సంబంధిత అధికారుల నుండి టెండరు ఫారం దాఖలు చేయుటకు ముందు కోరవచ్చును.

స్టేషన్: హైదరాబాద్
తేది: 22.07.2024

అధీకృత అధికారి
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ)

నేర రహిత సమాజమే ధ్యేయంగా పనిచేయండి

సివిల్ తగాదాల జోలికి వెళ్లొద్దు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్‌బాబు, అధికారులు

సిటీబ్యూరో, జూలై 22 (నమస్తే తెలంగాణ): నేర రహిత సమాజమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేరాలను అరికట్టడం, నేరస్తులను పట్టుకోవడం, నేర పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సీసీ కెమెరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలపై పటిష్ట నిఘా ఉంచాలని, నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీలైనంత సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. పుట్ పెట్రోలింగ్, సైకిల్ పెట్రోలింగ్ మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. సమర్థవంతమైన అధికారులకు ఎప్పటికీ ప్రోత్సాహం ఉంటుందని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినంగా ఉంటానని హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దన్నారు. నీతి నిజాయితీ, జవాబు దారితనంతో పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా శాంతి- భద్రతల పోలీసులు కూడా డ్రగ్స్ మహమ్మారిని తుది ముట్టించేందుకు నిబద్ధతతో పనిచేయాలన్నారు. పెరుగుతున్న సైబర్‌నేరాలను కట్టడి చేసేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన తేవాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి.. ప్రజలు కోల్పోయిన సొమ్మును తిరిగి రికవరీ చేయాలని, ఆ దిశగా దర్యాప్తు చేపట్టాలని సీపీ సూచించారు. ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా ఉండాలని షీ టీమ్స్‌కు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్‌చంద్ర, ప్రవీణ్‌కుమార్, కరుణాకర్, అరవింద్‌బాబు, శ్రీనివాస్, సునీతారెడ్డి, ఉషా విశ్వనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మృతి చెందిన చేపలను పరిశీలిస్తున్న మత్స్య సంఘం నాయకులు

చేపలపై విషప్రయోగం

4 టన్నుల చేపలు మృతి

కందుకూరు, జూలై 22: చేపలపై గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేశారు. దీంతో చెరువులో వదిలిన నాలుగు టన్నుల చేపలు మృతి చెందాయి. నేదునూరు గ్రామంలోని నల్ల చెరువులో మత్స్యకారులు చేపలను వదిలారు. ఆ చెరువులోని చేపలు మృతి చెందాయి. చేపలపై విష ప్రయోగం జరగడం వల్లే మరణించాయని మత్స్య కారులు భావిస్తున్నారు. సొసైటీ నాయకులు చేపలు మృతి చెందిన విషయాన్ని జిల్లా మత్స్యకారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అడ్‌హక్ కమిటీ డైరెక్టర్ దూస వెంకటేశ్ మదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి సన్నీళ్ల వెంకటేశ్ ముదిరాజ్, ఎఫ్ఏసీ అధ్యక్షుడు ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, పోలెమోని పాండు, మల్లేశ్, సతీశ్ చంద్ర, పర్వతాలు, నాగేశ్, యాదగిరి, వెంకటేశ్ తదితరులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విష ప్రయోగం చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం వారు పరీక్షల నిమిత్తం మృతి చెందిన చేపలతో పాటు చెరువు నీటిని కూడా హైదరాబాద్‌కు పంపించారు.

కత్తితో దాడి కేసులో.. ఏడాది జైలు.. జరిమానా

మారేడ్‌పల్లి, జూలై 22: రైలు ప్రయాణికుడిపై కత్తితో దాడి చేసి, సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లిన నిందితుడికి సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 200 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు నిచ్చింది. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. చిలకలగూడ ప్రాంతానికి చెందిన వై.చందు కిమ్స్ ఆస్పత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్నాడు. 2023, సెప్టెంబర్ 11న చందు డ్యూటీ ముగించుకొని ఎంఎంటీఎస్ రైల్లో రాత్రి 9.30 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. ప్లాట్ ఫారం నంబర్- 10 కాచిగూడ వైపు ఉన్న రైల్వే ట్రాక్ వైపు మూత్ర విసర్జన కోసం వెళ్తుండగా.. ఒక్కసారిగా ముగ్గురు వ్యక్తులు వచ్చి చందుపై కత్తితో దాడిచేసి, అతడి బ్యాగ్‌ను తనిఖీ చేశారు. అందులో ఏమీ దొరకలేదు. దీంతో సెల్‌ఫోన్‌ను లాక్కొని అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు చందు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి.. నిందితులు ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ సోహెల్ (25), చాంద్రాయణగుట్ట నివాసి పవన్ పవార్ (23), మచిలీపట్నం నివాసి రమేశ్ (28)గా గుర్తించి అరెస్టు చేశారు. ఆ తర్వాత రైల్వే కోర్టులో ప్రవేశపెట్టి, కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులకు ఏడాది జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్టు రైల్వే పోలీసులు వెల్లడించారు.

నకిలీ ఆదాయ సర్టిఫికెట్ల జారీ.. ముగ్గురి అరెస్టు

మంచాల, జూలై 22: నకిలీ ఆదాయ సర్టిఫికెట్లను సృష్టించి, జారీ చేస్తున్న ముగ్గురిని మంచాల్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. సోమవారం మంచాల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ బాబ్యానాయక్ మాట్లాడుతూ.. మంచాల తహసీల్దార్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సురేశ్‌బాబు స్థానికేతరులకు నకిలీ ఆదాయ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నాడు. సురేశ్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఉన్న లక్ష్మి మీ సేవ నిర్వాహకుడైన పత్తి రవికుమార్, గోరు రవికుమార్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సురేశ్‌కు, మీ సేవ నిర్వాహకుడైన రవికుమార్‌కు గోరు రవికుమార్ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడు. ఆదాయ సర్టిఫికెట్ అవసరం ఉన్న వ్యక్తులు గోరు రవికుమార్‌ను సంప్రదించగా.. అతడు పత్తి రవికుమార్ మీ సేవ కేంద్రం ద్వారా మంచాల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేస్తున్నాడు. తహసీల్దార్ కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న సురేశ్ బాబు ఎలాంటి పరిశీలన లేకుండా, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని ఆన్‌లైన్ ద్వారా జారీ చేస్తూ డబ్బులు తీసుకుంటున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన మంచాల తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై రజినీకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు ఇప్పిస్తామంటూ మోసాలు

ఢిల్లీలో బిహార్ సైబర్ చీటర్స్ అరెస్ట్

సిటీబ్యూరో, జూలై 22 (నమస్తే తెలంగాణ): రుణాలు ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ అమాయకులను మోసం చేస్తున్న బిహార్‌కు చెందిన సైబర్ ముఠాను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ కవిత కథనం ప్రకారం.. బిహార్‌కు చెందిన మనీశ్‌కుమార్, ఆకాశ్‌కుమార్, కుందన్‌కుమార్, తెలంగాణకు చెందిన వెంకటేశ్ మంజి రాథోడ్ తమకు తాముగా పేరున్న ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులమంటూ చెప్పుకుంటారు. ధాని, ఇండియన్ బుల్స్ సంస్థలో రుణాలు ఇప్పించామంటూ నమ్మిస్తారు. హైదరాబాద్ బహదూర్‌పురకు చెందిన బాధితుడికి పర్సనల్ లోన్ ఇస్తామంటూ ఫోన్ చేశారు. ధాని ఇన్‌స్టాంట్ లోన్ అంటూ చెప్పడంతో బాధితుడు తనకు రూ. 2 లక్షల రుణం కావాలని కోరాడు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని అందించాడు. ఆ తరువాత జీఎస్‌టీ, టీడీఎస్, పన్ను, ఇలా రకరకాల పన్నులు చెల్లించాలంటూ బాధితుడి వద్ద నుంచి రూ. 1.2 లక్షలు కాజేశారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రావు బృందం నిందితులు ఢిల్లీలో ఉన్నట్టు గుర్తించి అరెస్టు చేసి, నగరానికి తరలించారు.

అత్వెల్లిలో మహిళ పుర్రె.. హత్యగా అనుమానం

మేడ్చల్, జూలై 22 : మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో మహిళ పుర్రె లభించింది. ఘటనా స్థలంలో కనిపించిన ఆనవాళ్ల ఆధారంగా మహిళను హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అత్వెల్లి గ్రామం.. సర్వే నంబర్ 148, 149, 151, 152, 716, 717లో ఏర్పాటు చేసిన నార్నే ఎస్టేట్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి సోమవారం పుర్రె, వెంట్రుకలు, చీర, బ్లౌజ్, చేతి సంచి, చెప్పు కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై మురళీధర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గాంధీ దవాఖాన ఫోరెన్సిక్ ప్రొఫెసర్ కేవీ. నాగరాజు, సిబ్బంది సహకారంతో ఆధారాలను సేకరించారు. ఆరు నెలల కిందట హత్య జరిగి ఉండవచ్చని ఫోరెన్సిక్ నిపుణుల బృందం అనుమానం వ్యక్తం చేసింది. ఆరు నెలల కిందట పరిసరాల్లో ఎక్కడైనా మహిళ అదృశ్యమైనట్టు సమాచారం ఉంటే 9490617225, 8712553281 నంబర్లకు సమాచారమివ్వాలని ఎస్సై మురళీధర్ కోరారు.

గొర్రెల పంపిణీ కేసులో.. రాంచందర్‌కు బెయిల్

నాంపల్లి కోర్టులు, జూలై 22 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీలో నిబంధనలు ఉల్లంఘించి రూ.700 కోట్ల అవినీతికి పాల్పడినట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు నమోదు చేసిన కేసులో రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సబావత్ రాంచందర్‌కు బెయిల్ మంజూరైంది. నాంపల్లి కోర్టులోని ఏసీబీ కోర్టులో బెయిల్ మంజూరు కాకపోవడంతో నిందితుడు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. రూ.20వేల చొప్పున ఇద్దరి జమానత్‌లను ఏసీబీ కోర్టులో సమర్పించాలంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు సోమవారం నిందితుడి తరపున కోర్టుకు జమానత్‌లను సమర్పించారు. విచారణ అధికారికి సహకరించాలని కోర్టు జారీచేసిన ఉత్తర్వులలో పేర్కొంది. బెయిల్ ఉత్తర్వులు జైలుకు అందిన తర్వాత మంగళవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

స్తంభానికి ఢీకొని సాఫ్ట్‌వేర్ మృతి

పీర్జాదిగూడ, జూలై 22: ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కరెంట్ పోల్‌ను ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పీర్జాదిగూడ బుద్ధానగర్ కాలనీకి చెందిన ఎస్.అజయ్ కుమార్ (26) నగరంలోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం తన ద్విచక్రవాహనంపై స్నేహితుడు నిఖిలేశ్‌తో కలిసి కాచవానిసింగారం గ్రామానికి వెళ్లాడు. రాత్రి 12 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా.. దివ్యానగర్ కాలనీ సమీపంలోకి రాగానే బైకు అదుపుతప్పి కరెంట్ పోల్‌కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైకు నడిపిస్తున్న అజయ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై వెనుక కూర్చున్న నిఖిలేశ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. తలకు హెల్మెట్ లేదని, హెల్మెట్ లేకపోవడం వల్లే తలకు బలంగా దెబ్బ తగిలిందని పోలీసులు తెలిపారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.

(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

229th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **30.07.2024**. The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between 01.00 PM and 01.30 PM and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **23.07.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

VIDYANAGAR BRANCH: 787/22613, Mrs Mumtaz Begum, H.No.14-1-385, Special A Class, New Aghapura, Hyd. **SECUNDERABAD BRANCH:** (1) 787/20220, Mrs G.Premila, Bansilalpet, Near Bible House, Sec-bad. (2) 787/20302, Mrs R.Niharika, Behind Central View New Bhoiguda, Sec-bad. **HIMAYATHNAGAR BRANCH:** (1) 787/21680, Mr Kulaspur Chandrakanth, Rd.No.3, Maruthinagar Colony, Lothukunta, Sec-bad. (2) 787/22125, Mr Rothin Maiti, 2nd Floor, Old CIB Qrts, Khairatabad, Hyd. (3) 787/22127, Mr Saidala Mallikarjun, Bhagya Nagar, Golnaka, Amberpet, Hyd. (4) 787/22184, Mr P.Venkateswara Rao, Vivek Nagar, Chikkadpally, Hyd. (5) 787/22187, Mrs Maria Selvina, St.No.12, Hyderguda, Himayathnagar, Hyd. (6) 787/22189, Mr N.Chandra Sheker, G-T-Enclave, St.No.2, Hyderguda, Hyd. **MASAB TANK BRANCH:** (1) 787/26180, Mrs Najma Sultana, New Mallepally, Nampally, Hyd. (2) 787/26182, Mrs Najma Sultana, New Mallepally, Nampally, Hyd. (3) 787/26339, Mrs Najma Sultana, New Mallepally, Nampally, Hyd. (4) 787/26353, Mr Mir Mujtaba Ali, Near Owaise Play Ground, Tolichowki, Hyd. **DILSUKHNAGAR BRANCH:** 787/26081, Mr Allam Srinivas Rao, P.No.178, Jeedimetla Village, Qutubullapur, RR Dist. **KAMALA NAGAR BRANCH:** (1) 787/33721, Mr Sappati Anjani Kumar, Phase-1, Near Ganesh Temple, V.Puram, Hyd. (2) 787/33734, Mr Nakka Rajesh, 5-4-31/11, Kamalanagar, V.Puram, Hyd. (3) 787/33763, Mr Palvai Saidulu, P.No.22, Rd.No.1, Srinivasa Colony, Hayathnagar, Hyd. (4) 787/33814, Mrs Kiranjeet Kaur W/o Charanjeet Singh, P.No.14, Auto Nagar, LB Nagar, Hyd. (5) 787/33819, Mrs Kiranjeet Kaur W/o Charanjeet Singh, P.No.14, Auto Nagar, LB Nagar, Hyd. **CHAMPAPET BRANCH:** (1) 787/38944, Mrs Battina Jyothi, Vijay Prabha Homes, Rajireddy Nagar Colony, Champapet, Hyd. (2) 787/38952, Mr Nallabolu Satish Reddy, Adarsh Nagar, Champapet, Hyd. (3) 787/39048, Mr Putta Radhakrishna Srinivas, Singareni Colony, Saidabad, Hyd. (4) 787/39059, Mr Shetty Navaji, P.No.25, North Phase, Pragathi Colony, Meerpet, Hyd. **JUBILEE HILLS BRANCH:** (1) 787/29862, Mr Petluri Venkatarama Prasada Rao, F.No.107, SV Nagar, Sliver Spring Apts, Qutubullapur, Hyd. (2) 787/29948, Mrs C.Pratyusha Reddy, 8-3-767, Yellareddyguda, Hyd. (3) 787/30013, Mr Vulupala Chandrakant Reddy, P.No.13-B, F.No.402, Saxon Regency, Manikonda, Hyd. (4) 787/30024, Mr Raji Reddy Dongala, Rd.No.10, Noor Nagar, Bachside Cander Hospital, Hyd. (5) 741/14, M. Koteshwar Rao, Sri Krishna Nagar, Yousufguda, Hyd. **HEAD OFFICE:** (1) 787/12507, Kum Apoorva Yaddanapudi S/o Sarath Babu, P.No.104 Methodist Colony, Begumpet, Sec-bad. (2) 787/12508, Ms Ankitha Yaddanapudi, F.No.3D, Rd.No.2, Banjara Hills, Hyd. **KUKATPALLY BRANCH:** (1) 787/10963, Mrs Tirumani Venkata Ramana, P.No.166/2/B, Rd.No.8, Venkatram Nagar, Suraram, Hyd. (2) 787/10972, Mrs Gogineni Bramaramba, F.No.202, Behind My Home Jewel, RTC Colony, Chandranagar, Hyd. **GACHIBOWLI BRANCH:** (1) 787/10860, Mrs Priya Deepika, F.No.146, L&T Serene Country, Gachibowli, Hyd. (2) 787/10861, Mrs Priya Deepika, F.No.146, L&T Serene Country, Gachibowli, Hyd. (3) 787/10862, Mrs Priya Deepika, F.No.146, L&T Serene Country, Gachibowli, Hyd. (4) 787/10867, Mr Sagi Vishnu Murty, F.No.146, L&T Serene Country Near Urdu University, Gachibowli, Hyd. (5) 787/10877, Mr Ravuri Nagabhushana Rao, P.No.1129, Madhapur, Ayyappa Society, Hyd. (6) 787/10896, Mr Ravuri Nagabhushana Rao, P.No.1129, Madhapur, Ayyappa Society, Hyd. (7) 787/10905, Mr Muddagowni Subhash Goud, Mega City No.692, Srinikethan Colony, Rd.No.3, Banjara Hills, Hyd. (8) 787/10925, Mrs Gali Rajya Lakshmi, P.No.64, Arunodhaya Colony, Madhapur, Hyd. (9) 787/10927, Mr Katta Kiran, P.No.30, Telecom Nagar Extension, Gachibowli, Hyd. (10) 787/10928, Mr Katta Kiran, P.No.30, Telecom Nagar Extension, Gachibowli, Hyd. (11) 787/10952, Mrs Katta Swetha, P.No.30, Telecom Nagar Extension, Gachibowli, Hyd. **BANDLAGUDA BRANCH:** (1) 787/7671, Mr K.Yesudasu, Sy.No.58, Fathullaguda, Bandlaguda, Hyd. (2) 787/7673, Mr Challa Raju, Mythri Nagar, Rd.No.8, LB Nagar, Hyd. (3) 787/7677, Mrs Polu Jyothi, Almasguda, Saroornagar, Hyd. (4) 787/7696, Mr Nakka Aravind, Marripally, Hayathnagar, Hyd. (5) 787/7716, Mrs Gadila Manjula, F.No.303, Indu Aranya Apts, Bandlaguda, Hyd. (6) 787/7717, Mrs T.Rajitha, P.No.24, New Mamatha Nagar Colony, Nagole, Hyd. (7) 787/7744, Mrs Gadila Manjula, F.No. 303, Indu Aranya Apts, Bandlaguda, Hyd. **SAROOR NAGAR BRANCH:** 787/4776, Mr Shaik Hafizur Rehman, Block-11, H.No.9, MCH Colony, Amberpet, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

కూలిన భారీ వృక్షం.. ఒకరి మృతి

చార్మినార్, జూలై 22: చెట్టు కూలిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శాలిబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. శంషీర్‌జంగ్ ప్రధాన రహదారిలో ఉన్న వందేళ్ల నాటి భారీ వృక్షం ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో సోమవారం కుప్పకూలింది. ఆ సమయంలో ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన తల్లీకొడుకు చికిత్స కోసం ఆస్పత్రికి వెళ్లి.. తిరిగి ఇంటికి వస్తున్నారు. వీరు శంషీర్‌గంజ్‌కు చేరుకోగానే ఆ భారీ వృక్షం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో తల్లిని రక్షించబోయిన షేక్ అహ్మద్ (43)కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనలో మరో 12 మందికి స్వల్ప గాయాలైనట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు. చెట్టు కూలిన ఘటనలో పలువురి ద్విచక్రవాహనాలు సైతం ధ్వంసమైనట్లు బాధితులు తెలిపారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. జీహెచ్ ఎంసీ మాన్‌సూన్ టీం సభ్యులు కూలిన చెట్టును తొలగించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-మాధాపూర్-15330, 3వ అంతస్తు, KTCI BLG, ఇమేజ్ హాస్పిటల్, హైటెక్‌సిటీ రోడ్, శ్రీరామ కాలనీ, మాధాపూర్,